


ప్రేమంతో పెండ్లికి నీరద ఒప్పుకున్నది. సుందరం గారికి పెద్ద బరువు తప్పినట్లయింది. శశికి సెలవుల్లో, బాగా ఉబుసుపోయే 'కాంసెరుస్' దొరుకుతుంది.

నీరదపట్ట పరీక్షకు కూర్చున్నది. పరీక్ష అయితే బాగానే వున్నది. తానూ బాగానే వ్రాశానంటుంది. మళ్ళీ కూర్చోవలసిన అవసరం లేదంటుంది. అయితే పరీక్షా ఫలితాలు వస్తేకాని 'సస్పెన్సు' తొలగదుగా! అవి వస్తే పెద్ద బెడద తీరిపోతుంది. పై చదువు మాటో? ఆ ఆలోచనే ఆమెకు రాలేదు. వచ్చినా, ఇది తేలనిదే రెండవదాన్ని గురించి ఏమి చెప్పగలదు? ప్యాసయినప్పటి మాట! పేపర్లు కూడా వెనుకటివలె అంత తేలికగా లేవు. అయినా చదువులోనూ లోటు లేదు. చదివినది వ్రాయడంతో కూడా ఉంది మరి. వ్రాసినదాని విలువ ఎదుటివారి మనసు సాకర్షించాలి కనుకా, ఆ విలువను మనం నిర్ణయించలేము కనుకనూ, ఆమె ముందు చదువుకు ఆలోచన చేయడం లేదు. ఇక చదువు ఎట్లాగూ విబద్ధి కాదు కనుక, నాన్న 'మాట'కు జవాబు చెప్పాలి. ఆ ప్రస్తావన ఇంతకు ముందే వాళ్ళిద్దరూ తాను ఇంటర్ క్లాసులో ఉన్నప్పుడూ, తరువాత క్రితం సంవత్సరం కూడా రావడం జరిగింది.

"ఇప్పుడే నా పెళ్లికి తొందర ఏమిటి నాన్నా?" అన్నది తాను. ఎప్పటి కప్పుడు పెండ్లి విషయంలో తనను ఒప్పించడానికి ఆయన ప్రయత్నించినా, బలవంతం మాత్రం చేయలేదు. అదే ఆయనలో మంచితనం. క్రిందటిసారి ఈ విషయం వచ్చినపుడు తాను చెప్పింది. "చదువింకా ఒక గడికి రాలేదు కదా; ఇప్పుడే పెళ్లి ఎందుకు నాన్నా?" అన్నది.

"ఈ చదువుకి అంతు అన్నది ఏముందమ్మా?"

"కాదు నాన్నా! డిగ్రీయినా తీసుకోనిదే పెళ్లి చేసుకుంటే లాభ మేమిటి?"

"డిగ్రీ వచ్చాక మాత్రం లాభ మేముంటుందనీ? ఉద్యోగం కోసం కాని పెళ్లికి డిగ్రీతో సంబంధం లేదు. ఉద్యోగాలు చేయడం తప్పని వాళ్లకు కాని మన కెందుకని విజ్ఞానం కావాలంటావా? ఈ రోజుల్లో కాలేజీల్లో నీ కేమి విజ్ఞానం దొరుకదు! పైగా, జీవితం అంటు అన్నది ఎక్కడని పుట్టినది మొదలు చచ్చేవరకూ చదువులూ, పరీక్షలేనా! ఇక జీవితంలో సరదాలు తీరేదెప్పుడు?"

"ఇంకా చదువుకోవడం నాకు సరదా నాన్నా!"

శశి ఎక్కడినుంచో పక్షిలా వచ్చి వ్రాలింది. అందరి విషయాల్లోను కలుగజేసుకుంటుంది శశి.

"పెళ్లి అక్కయ్యని ఒకటో తరగతిలో వేర్పించండి నాన్నగారూ!"

"నీ కెందుకే మొద్దూ?" అన్నది నీరద.

"అక్కయ్యకి పెళ్లి చేసెయ్యాలి నాన్నగారూ!" శశి అన్నది కొంటెగా.

నీరదకు రెట్టింపు కోపం వచ్చింది. కోరు షమా కలిగింది. శశి జడ పట్టుకొని గుంజుదామని అందుకోన బోయినది. జడ అందలేదు. విగురుని దొరికింది — శశి పారిపోయినది. రిబ్బను మాత్రమే నీరదకు చిక్కినది. సుందరంగారు చిన్నగా నవ్వుకున్నారు.

"ఈసారి నా విషయంలో కలుగజేసుకో చెప్తాను, ఏం చేస్తానో?" బిగ్గరగా అరచినది నీరద.

"ఏం చేస్తావ్? భోజనం!"

నీరదకు వళ్లు మండినది. ఫిర్యాదు చేస్తున్నట్లు నాన్నగారి వైపు ముఖం త్రిప్పింది. బయటి నుండి కిలకిలా నవ్వినది శశి.

శ్రీ పోడంకి
[illegible]

"పోనీలే అమ్మా! చిన్న పిల్ల. తెలియక అట్లా అల్లరి చేస్తుంది." అనేసి సుందరంగారు, ఆ విషయం అక్కడికి ఆనాటితో ఆపివేశారు. మొన్న మొన్నటి వరకూ ఆ విషయం మళ్లీ రానేలేదు. పెండ్లి విషయంతో నీరదకు ప్రత్యేకంగా అభ్యంతరా లేమీ లేవు. అయితే, నాన్నగారి మాట వెంటనే అంగీకరించనూ లేదు. తన స్నేహితురాండ్రతో సంప్రదిస్తేనే గాని, తాను ఏ నిర్ణయానికీ రాలేదు. వాళ్లలో ఎవరూ ఇప్పుడు పెండ్లి చేసుకోవడం లేదు. పరీక్షా ఫలితాలు తెలిస్తే కాని ఏమీ తేలదు. అయితే ప్యాసయిన వాళ్లు మటుకు పై చదువుకి ప్రయత్నించాలని నిశ్చయించుకున్నారు. వాళ్లకి తాను ఏమాత్రమూ తీసిపోకూడదని నీరద నిశ్చయం. మరి నాన్నకు ఏమి జవాబు యివ్వాలి? పద్దెనిమిదేళ్లు దాటాక కూడా, అప్పుడే పెళ్లి వద్దంటే, మూర్ఖంగా ఉంటుందేమో? మరి పెళ్లి చేసుకుంటే చదువు సాగే దెట్లా? నాన్న బలవంతం చేసినప్పటి మాట కదా! ఫూరికేనే చేసుకోమని అన్నాడు. ఇప్పుడే వద్దన్నది తాను. మళ్లీ ఆ ప్రస్తావన వచ్చినప్పుడు చూడవచ్చు. అయినా నాన్న స్వభావం తనకు తెలుసు. ఏ పనికీ నాన్న, ఎప్పుడూ, ఎవర్నీ నిర్బంధపెట్టరు.

నీరద వివాహ విషయమై సుందరంగారి దగ్గర చాలామంది ప్రస్తావించారు. ఆయనకు నిర్లిప్తం ఎక్కువ. అప్పటి కప్పుడు ఏదో చెప్పేసి ఫూరుకుంటాడు. ఎప్పుడో కాని దానికి మళ్లీ రెండవ ఆలోచన రాయడు. ఇచ్చినా, స్థిరమైన నిర్ణయానికి అంత తొందరగా రారు.

సుబ్బారావుగారు ఒకసారి ఆ విషయం 'క్లబ్'లో కదిపారు. మొత్తంమీద, ఈ సంవత్సరం చేసే ప్రయత్నంలోనే ఉన్నానని చెప్పి రాయునకు. మంచి లౌక్యుడు కనకా, తనకు కావాల్సినవాడు కనుకా, మంచి సంబంధం ఒకటి చూడమని కూడా ఆయనకు చెప్పాడు.

"అయితే మన రామానికే చేసేస్తే బాగుంటుం దేమో కదండీ?" అన్నాడు సుబ్బారావు గారు.

"రామమా? మన శంకర్రావు కొడుకేకదూ?"

"అతనే! యూనివర్సిటీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. నాలుగు వందలు జీతం."

"అవును. మా ఇంటికి అప్పుడప్పుడు వస్తూనే వుంటాడు. మరిచేపోయాను అతని సంగతి!"

"[illegible] రోజునే మాట్లాడి మీకు తెలియబరుస్తాను."

"ఓ, తప్పకుండా!"

ఆ రోజునే రాత్రి తొమ్మిది గంటలకు ఫోను చేశాడు సుబ్బారావుగారు. పెళ్లికి రామం సమ్మతించాడనీ, దగ్గరలో ఏ ముహూర్తాని కయినా సరే తనకు అభ్యంతరం లేనట్లు చెప్పాడు.

నీరద పెళ్లి విషయం ఇంత తొందరగా పరిష్కారము కావడం సుందరం గారికి చాలా ఆశ్చర్యంగా ఉన్నది. నీరదతో ఆ విషయం ప్రస్తా

"రామం ఎలాంటివాడు నీరదా?"

"మంచివాడే నాన్నా!"

"అంటే?"

"తెలిసిన వాడూ, చాలా సరదా అయిన వాడూను. ఎప్పుడూ మన ఇంటికి వస్తూనే వుంటాడుగా నాన్నా!"


"అయితే సరే! బాగానే వుంది."

"ఎందుకు నాన్నా?"

"ఏం లేదమ్మా, తరవాత చెప్తాను." సుందరం గారు శశి కేసి చూసి, ఆ సంభాషణ అప్పుడు అక్కడితో ఆపేశారు. శశి చిన్నపిల్ల. అన్ని విషయాలూ ఆమె ఎదురుగా మాట్లాడకూడదు— తన గదిలోకి వెళ్లి వార్తా పత్రిక తీసుకుని కూర్చున్నారు.

శశికి సూక్ష్మబుద్ధి వున్నది. అవతలిస్తే పేనులు కొక్కెపెట్టగలదు. నాన్నగారు అక్కయ్యతో ఏదో విషయం మాట్లాడుతూ, తను రావడం చూసి ఆపివేశారు. ఏమిటో ఆ రహస్యం? ఎట్లాగయినా కూపీ తీయా లనుకుంది. అక్కయ్యతో మరిగే విధానం ఆమెకు చక్కగా తెలుసు.

రెండు ఎర్ర గులాబులు మొక్క నుండి తెంపినది శశి. అక్కయ్య తన గదిలో కూర్చుని టాయిలెట్ చేసుకుంటున్నది. వెనకాలనే వెళ్లి గులాబులు రెండూ ఆమె తలలో తురిమినది. వాటిని వాసన చూసి, ఆమె మెడలో గిలిగింత పెట్టినది.



గోల్కొండ దుర్గం —ఫోటో: శ్రీ బి. గోవర్ధన్

నీరద చలించింది. శశి ఆమె భుజాల చుట్టూ చేతులు కప్పి కౌగలించుకొన్నది.

ఇలాటి ప్రవర్తన శశికి క్రొత్త కాదు. ఒక్కొక్కప్పుడు నీరదకు కోపం వస్తుంది; మరొకప్పుడు చెల్లెలిపై అభిమానమూ ముంచుకొని వస్తుంది. ఇద్దరికిద్దరూ చిన్న పిల్లల్లా చిలిపి అల్లరి చేస్తారు. అయితే అక్కయ్య 'మూడ్సు' కనిపెట్టి ఆడిస్తుంది శశి.

"నేను అడిగింది చెప్పితే నీ కో మంచి బహుమతి ఇస్తానే నీరదా!" అన్నది శశి, అక్క గడ్డము రాస్తూ.

"ఏమి టా బహుమతి?"

"ముందు నే నడిగేది చెప్పాలి కదా!"

"అడుగు, చెప్తాను."

"అబద్ధమాడితే ఆడపిల్లలు పుడతారు!"

"ఓ, యస్!"

"నాన్నా, నువ్వూ ఇందాక ఏమిటి మాట్లాడుకొంటున్నారు?"

"ఎప్పుడు?"

"ఇందాకా, నేను నీ గదిలోకి వచ్చే ముందు."

"రహస్యా లేమీ మాట్లాడుకోలేదు."

"పోనీ ఏమిటన్నారో చెప్పవటే?"

"పూరికేనే, రామం గురించి ఏదో అడిగాడు నాన్న."

"ఏ రామం? మన రామమే?"

"శంకరం మామయ్యగారి రామం."

"ఏమడిగాడూ?"

"ఎలాంటి వాడన్నాడు?"

"........?"

"మంచివాడే—అన్నాను."

"ఇంగ్లీషు సినిమాలే చూస్తాడనీ, పేకాటలో పిచ్చి అనీ, జల్సారాయుడనీ చెప్పలేదూ?"

"లేదు."

"నన్నడిగితే చెప్పేదాన్ని. ఆమధ్య ఓ అమ్మాయి అతన్ని ప్రేమించి వంత పని చేసిందనీ 'రాయిటర్' ఫోగట్టా!"

"వద్దులే వాగుతావేం? నాన్నకు వినిపిస్తుంది."

"వినిపిస్తే మాత్రం? నాకు భయమేం?"

"మెగాఫోన్ ఒకటి తెచ్చి యీయమన్నావా?"

"నాకేం అవసరం లేదు కానీ, నీ తెలివికి సంతోషిస్తున్నాను నీరదా!"

"అయ్యో పాపం! అంత శ్రమెందుకు నీకు?"

"రామంగురించి నాన్న ఎందుకు కదుపుతున్నాడో కొంచెమయినా ఆలోచించావా?"

"అంటే?"

"ఓసి వెర్రి శశీ! నీ పెళ్లి చేసేస్తారు రామంతోటి. ఏదొక శుభముహూర్తమునకు తాము బంధుమిత్ర పరివారంగా విచ్చేసి....."

"ఏమే శశీ!"

"ఏం? పెండ్లి కుమారుడుగారు నీకు నచ్చలేదా?"

"నోర్మూయ్."

"అయామ్ సారీ! తప్పు అంటే మన్నించుదురు గాక!"

"గెటవుట్!"

"ఖుదా భలాకరే!"

వాక్యకత్తెలా నిష్క్రమించినది శశి. రెండవ వైపు నుంచి, ఈ గలభా విని సుందరంగారు నీరద గదిలోకి వచ్చారు. నీరద వాతాయనం నుండి బయటకు చూస్తున్నది. చూస్తూ ఏమో ఆలోచిస్తున్నది.

"శశి ఏమంది నీరదా?"

నాన్న పిలుపుకి ఉలిక్కిపడ్డది నీరద. ఆమె చూపు చెదిరినది. ఆమె అందమే చెదిరినది. వ్రేళ్ళే కంపించినవి — ఆమె శరీరం నీరద వలె కన్పడ్డది.

తన రోషమును నాన్న పసిగట్టారా? ఏమో? పెదవులపైకి కృతకమైన నవ్వు తెచ్చుకొన్నది.

"ఏమీ లేదు నాన్నా!"

"పెళ్లి గురించి దాని కెట్లా తెలిసింది?"

"అదొక ఫూల్ నాన్నా!"

"ప్చ్! చిన్న పిల్ల!"

"పదహారేళ్లు దాటాయి. ఇంకా చిన్నపిల్లేమిటి నాన్నా?"

"నీకంటె చిన్నదే కదా నీరదా! దానితో ఏమిటి కాని, ఒక్క విషయం చెప్పు. రామంతో పెళ్ళి చేయడానికి నీ కేమైనా అభ్యంతరం ఉన్నదా?"

పైట కొంగు వ్రేలికి తిప్పుతూ, కాలి బొటన



"ఎలా ఉందండీ ములక్కాయల కూర?"

"భేషుగ్గా ఉంది. ములక్కాయలు ములక్కాయల్లాగే ఉన్నాయంటే నమ్మి!"

(వే)లితో నేలపై అర్ధ చంద్రాకృతిగా గీస్తున్నది. ఆమె కళ్లు క్రిందకే చూస్తూ యేమో యోచిస్తున్నవి.

ఇంటి వెనుక దొడ్డిలో యెక్కడో, దూరంగా చెట్ల నడుమ్నున్న శశి గాజుల గలగల వినబడ్డది.

"ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు?"

"ఏమీ లేదు నాన్నా!"

"అతనంటే నీకు ఇష్టం లేదా?"

"అది కాదు నాన్నా!"

"మరి?"

"ఏమీ లేదు."

"అంటే?"

"నా తిజల్ట్సు) పడిన తరువాత అయితే—"

"రిజల్ట్సుకీ, పెళ్లికీ సంబంధ మేమిటమ్మా? "

"అది కాదు నాన్నా, చదువుకి ఆటంకం కలుగుతుందేమో!"

"మరేం భయంలేదు. ప్యాసయినప్పుడు కదా ఆ ఆలోచన. అప్పటి పరిస్థితుల్ని బట్టి చూద్దాం. ముందు పెండ్లి నిశ్చయం అయిపోనీ. చదువు మాట నేను చూస్తాగా!"

"మీ ఇష్టం."

"నాకు తెలుసు. నా నీరద నా మాట కాదంటుందా?"

రామంతో పెండ్లికి నీరద ఒప్పుకున్నది. సుందరం గారికి పెద్ద బరువు తప్పినట్లయింది.

శశికి సెలవుల్లో మంచి కాంపెయిన్ దొరికింది. రామం మునుపటి వలెనే వస్తూ పోతూ వున్నాడు. ఏదో పిచ్చాపాటీ మాట్లాడి సుందరం గారితో కాసేపు కాలక్షేపం చేస్తూ వుంటాడు. నీరదనూ పలకరిస్తాడు. శశిని గేలిచేస్తాడు. నిజంగా అత నేమీ చేయడు. శశి తానే చేస్తుంది; చేయిస్తుంది. రామాన్ని ఏదో ఒక వంకని విమర్శ చేస్తూనే వుంటుంది.

"కాలేజీలో చదివే అమ్మాయి లందరూ చేసే పని ఇదేనా శశి?" అని అడిగాడు రామం.

"అంటే?"

"కన్పించిన మగవాళ్లకి వంకలు ఎంచుతూ వుండడ మేనా?"

"బావగారు పొరబడుతున్నారు. వంకలు ఎంచేది మగవారే కాని ఆడవాళ్లు కారు. ఏవేవో చెత్త సినిమాలు, ఇంగ్లీషులో చెత్తగా చూసి, ఈ 'మాడరన్' హీ రో లకి, చూసిన అమ్మాయి లందరికీ ఏవో వంకలు పెడుతూ గేలి చేయడమే పెద్ద హాబీ. వాళ్ళు చూసే ఆడపిల్ల లందరూ తమ తెరమీది ప్రియురాళ్లలా ఉండాలని వారి కోరిక. అదే కల్చరు వాళ్లకి! అందుకని, తమ ఇంటరెస్టుల కనుగుణంగా తయ్యారవాలని వాళ్లని వెక్కిరిస్తారు. అందుకని తెగించి మేమూ వాళ్ల తాళం పడతాము. గురివింద గింజ సామెత తెలుసా బావా?" అని నాలుక కొరుక్కున్నది శశి.

ఈ ధోరణి నీరదకు నచ్చలేదు. "ఇక కట్టి పెట్టు శశీ! నోటికి వచ్చినట్లు వాగితే నాన్నను పిలుస్తాను."

రామానికి నవ్వు వచ్చింది.

"బావగారికి 'జనరల్ నాలెడ్జి' బోధిస్తూంటే అడ్డు తగలకు అక్కయ్యా!"

"నోరు మూసుకో!"

"మూశాను. బావగారూ! ఈ విండ్సు మనకి ఫేవరబుల్‌గా లేవు. అనువుగాని చోట అధికుల మనరాదు. అల్లా బయటకు షికారు వెడదాంపస్తారా"

"మీ అక్కయ్య ఏమంటుందో?"

నీరద తల ప్రక్కకు త్రిప్పింది.

"సరి — రెడ్ సిగ్నల్, మొదలాడ వస్తున్నట్లుంది. నీరదా దేవి నీరసురాలు. డాక్టరు ఆమెను 'రెస్టు' తీసుకోమని వ్రాసియిచ్చాడు. ఇంతకీ మీరు వస్తారా రారా?"

"మీ అక్కయ్య రానంటే ఎట్లా?"

"నాసికీ, నాకూ ఈమధ్య 'డిప్లమాటిక్ రిలేషన్సు' దెబ్బ తినినవి. మీరే రాజీ చేయండి."

చివరకు రామం ప్రోత్సాహంపై నీరద ఒప్పుకున్నది. ప్రోగ్రాం మార్చి సినిమాకు వెళ్లాలని నిశ్చయించారు.

చిత్రం పూర్తి అయింది. సినిమా రావానికి వచ్చింది. శశికి 'థ్రిల్లింగ్'గా ఉంది. సినిమావల్ల నీరదకు తల నొప్పి వచ్చింది.

శశి ప్రవర్తన థియేటరులో నీరదకు యెబ్బెట్టుగా కన్పించింది. పకపకలూ, పికపికలూ! నీరదకు నిజంగా కోపం వచ్చింది. అసహ్యం కూడా కలిగింది. కొంత అసూయా వున్నది. కాని చిన్నపిల్ల, చెప్పినా దానికి తెలియదు. రామం అట్లాంటివి చాలా తేలికగా తీసుకుంటాడు. నీరదకు ఆ రాత్రి అంతా తల నొప్పి అట్లానే వున్నది.

రామం స్వతహాగా సరదాడి మనిషి. తాను పది మందితో ఎంత చనువుగా వుంటాడో, వాళ్లూ అత నితో అట్లా వుండాలని అతని అభిలాష. అయితే, తనంత తానుగా ఎప్పుడూ అధికంగా మాట్లాడడు. అది ఎదుటి వారిని బట్టి వుంటుంది. నీరద చాల లోతు మనిషి అని అతనికి తెలుసు. ఆమెతో అందుకే చాల తక్కువగా మాట్లాడుతాడు. నీరద అభిరుచులూ, అభిప్రాయాలూ రామం చక్కగా అర్థం చేసుకున్నాడు. ఆమెలోని ఏ విశిష్టత ప్రత్యేకంగా అతని నాకర్షించిందో చెప్పలేము గాని, ఆమెమాత్రం అతని హృదయ నీరద అయినది. సుబ్బారావుగారి రాయబారం ఫలించి వీ రిద్దరికీ పెళ్లి నిశ్చయమయింది.

అక్కయ్యకు వివాహం నిశ్చయమయింది కనుక, రామంతో వెనుకటి కంటె కూడా చనువు తీసుకున్నది శశి. బావగార్ని గేలి చేయడం మరదళ్ల జన్మ హక్కు అనుకుంటుంది శశి. తెలియక ఒక్కొక్కప్పుడు అతిగానూ ప్రవర్తిస్తుంది. కొంత వేయ్యాలనీ చేస్తుంది.

రామం వక్కని వాడనీ, పెద్ద ఉద్యోగం చేస్తున్నాడనీ, సరదా అయినవాడనీ, అక్కకు తగినవాడే నని శశి అనుకున్నది. అతనివద్ద చనువు తీసుకున్నది. కాని అయితే ఒక్క అనుమానం కలిగింది. "తన చనువుకి అక్కయ్య ఏమని అనుకుంటుందో?" తనవలె మాట్లాడ లేదు కనుక, తనని చూసి, 'అసూయ' పడుతుందేమో? ఎప్పుడూ కులాసాగా వుండడం తెలియని అక్కయ్యకు — తా నేమి చేయగలదు? అది ఆమె లోపం. పైగా అసూయ పడేటట్లు ప్రవర్తించినట్లుగా తన కేమీ గుర్తు లేదు. బావ చాల సరదా అయినవాడు.

ఒక రోజున నిజంగా అక్కయ్య తనపైన కోప్పడ్డది. తనని తిట్టింది. తన పద్ధతి ఎవరైనా చూస్తే యెంత లోకువగా వుంటుందో తెలుసుకో మన్నది.

బొల్లి సమస్త చర్మవ్యాధులు

మేహపాడ, స్పర్శజ్ఞానములేని మచ్చలు, సెగ, సవాయి మొదలగు సుఖవ్యాధులు, ఇంద్రియస్ఖలనము, స్వప్నదోషము, స్త్రీల బహు దోషములు, మూర్ఛ, మూలశంఖ, అజీర్ణము, మొండిదగ్గులు మొదలగు వ్యాధులకు అమోఘమైన చికిత్స. 1920 లో స్థాపింపబడి, 38 సం.లు ఏకధాటిగా సేవచేయుచున్న కంపెనీ రెడ్డి అండ్ కో., యని తెలుసుకోండి. ఇతర నకిలీ కంపెనీలు చూచి మోసపోకండి. మా ఔషధములనే సేవించి శాశ్వత ఆరోగ్యమును బడయుండి. మీ ప్రాణముతో జూదమాడకండి. నేడే మా క్యాటలాగు కొరకు వ్రాసి తెప్పించుకోండి. క్యాటలాగు, సలహాఉచితం.

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)

గోపాలపురం,

తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

అక్కయ్యకు పట్టరాని అసూయ వున్నదని అప్పుడు తెలిసింది శశికి. రామాన్ని ఏమీ అనలేక ఆ కోపం తనపైన తీర్చుకుంటున్నది. కాబోయే భర్తమీద నీరదకు ఇప్పు డేమి అధికారం వుంది?

శశికి అక్కయ్యమీద నిజమైన కోపం వచ్చినది. కాని, అట్లనే అణచుకున్నది. తాను చిన్నది కదా!

రామం అయిదేళ్ల నుండి ఉద్యోగం చేస్తున్నాడు, నిశ్చింతగా బ్రతకగల్గినంత డబ్బూ వెనక వున్నది. ఆదాయమూ వస్తున్నది. ఇక పెండ్లి కాలస్య మెందుకు? నదుష్టుతోనూ, వస్తిక్షతోనూ ఎన్నో చేసారిన వ్యక్తి రామం. జీవితాన ఒక బాటలో పడిన వాడు కనుక, నిర్లిప్తంగా జీవితం గడపాలని అతని ఉద్దేశ్యం! అందువల్లనే, సాధ్యమయినంత త్వరలో వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. నీరదకూ, తనకూ పెండ్లి నిశ్చయ మయింది. కాని పరీక్షా ఫలితాలు ఎప్పుడు వస్తాయో?

నీరద మొదటి శ్రేణిలో ప్యాసయింది. తప్పక అభినందించాలి, అనుకున్నాడు రామం.

అక్కయ్యకు క్లాసు వచ్చింది. బావ ఎట్లా ఫీలవుతున్నాడో తెలుసుకోవాలి! నీరదకు గర్వం చాలా పెరుగుతుంది.

సుందరం గారికి ఆనాడు చాలా సంతోషంగా వుంది. అయితే వెనుకనే వేరే సమస్య బయలు దేరింది. ఫ్రెండ్సుతోబాటు నీరద కూడా ఎం. బి. బి.ఎస్. లో చేరుతా నంటున్నది. డబ్బు ఖర్చు ఆయనకు సమస్యే కాదు. అయితే ఇంకా నాలు గయి దేళ్లు పెళ్లి చేయకుండా ఆపడం మంచిదా?

ఉద్యోగం చేసుకుంటున్న వాడు, రామం అప్పటి వరకూ ఆగుతాడా? ఆయన ఎటూ నిర్ణయించలేక పోయారు. చదువుకి పెండ్లివల్ల ఏమీ ఆటంకం రాదనీ, వెంటనే పెళ్లికి అంగీకరించాలనీ నీరదకు 'ఇంప్రెస్' చేయా లనుకున్నారు సుందరంగారు.

నీరద దరఖాస్తు పెట్టినది. అనాయాసంగానే సీటు వచ్చింది. ఆమె కాలేజీలో చేరడానికే నిశ్చ యించుకొన్నది.

ఇది ముందే వూహించింది శశి. అక్కయ్య కింకా చదువు సరదా తీరలేదు కాబోలు. తన కాలేజీలో చదివితే మజా తెలుస్తుంది. తెంపలు వాయించు కుని బుద్ధిగా పెండ్లికి ఒప్పుకుంటుంది.


రామం సందిగ్ధంలో పడ్డాడు. శశి చెప్పినట్లు నీరదకు వివాహం వాయిదా వేయాలనే అనిపిస్తున్నదా?

ఒక రోజున 'క్లబ్'లో నీరద వివాహ విషయం మళ్లీ సుందరం గారితో కదిపారు సుబ్బారావు గారు.

"నీరద మెడిసిన్‌లో చేరినదని విన్నాను?"

"అవును. వద్దని ముందు గట్టిగా చెప్పాను. రెండు రోజులు భోజనం మానేసి ఏడుస్తూ కూచుంది. సరే, కానిమ్మన్నాను."

"మంచిదే! ఒక్కొక్క తరం గడచినకొద్దీ చదువు మీద ఆసక్తి ఎప్పుడూ ఎక్కువ వవుతుంది. పైగా ఆలోచిస్తూ అన్నాడు.



(భువనేశ్వరాలయం)

## కుడ్యశిల్పం —ఫోటో: శ్రీ ఎ. వి. రామమూర్తి

తెలివంతురాలనది నీరద! అయితే ఒక్కటే ప్రశ్న. చదువు కోసం పెళ్లి వాయిదా వేయడం ఎందుకు?"

"అదే నేనూ అన్నాను. అప్పుడే తొందరేస్తుంటున్నది. ఈ కాలపు పిల్లలతో వాదించలే మనుకోండి."

"అప్పుడు మీరే మన్నారు?"

"సరే కానిమ్మన్నాను."

"అయితే రామం ఉద్దేశ్యం తెలుసుకోవాలి. కొంత వరకూ అతను ఆగుతాడా మరి? అతన్నే అడిగితే తెలిసిపోతుందిగా! నేను మాట్లాడుతానులెండి."

రామంతో ఆ విషయం ముచ్చటించారు సుబ్బారావుగారు. ఈ ఏటికి పూరుకుంటే, పై సంవత్సరం ఆమెను ఒప్పించి చేయించేస్తా మన్నారు. రామం

ఎప్పుడో కాని తన ఇంటికి రానిది, ఒక రోజున హాఠాత్తుగా వచ్చి ప్రారంభించింది శశి. నరాసరి రామం గదిలోకి వచ్చింది. గులాబీల గుబాళింపుతో రామం వెనుకకు తిరిగి చూశాడు. నవ్వుతూ పల్కరించినది శశి.

ఆ నవ్వు చాలా బాగున్నది. స్వతహాగా చలాకి అయినది. ఆమె ఏక్కడికి వస్తే అక్కడికే సందడి తెస్తుంది. ఇంట్లో అందరినీ చాలా చనువుగా పలుకరించడమూ, ఎంతో హుషారుగా తిరుగు తూండడమూ ఆమెకు అలవాటు.

*నీరద మెడిసిన్‌లో చేరడమూ, వాళ్లనాన్న వెంటనే పెండ్లి చేసుకోమనడమూ, ఆమె వాయిదా వేయడమూ*

(మిగతా 56 వ పేజీలో)



ఇటీవల శ్రీ బి. యస్. రెడ్డిగారి ఆధ్వర్యాన తిరుపతిలో జరిగిన నాటక పోటీలలో ద్వితీయ బహుమతి నందుకొన్న ఆర్టు క్రియేటర్సు అసోసియేషన్ వారి నీతి నాటకంలో కథానాయకి పాత్రను నిర్వహించిన కుమారి కళావతి

## పృధ్వీరాజ్ చౌహాన్

దినేష్ ఫిలిమ్సు వారి పృద్వీరాజు చౌహాన్ చిత్రం శ్రీకాంత్ స్టూడియోస్‌లో షూటింగ్ జరిగింది. గత వారం ఎనిమిది రీళ్ళు తీశారు.

ఇందులో జైరాజ్, బియుహ్ వ్యాస్ మొదలైన వారు నటిస్తున్నారు. ఈ చిత్రానికి హరిసుఖ్ భట్ దర్శకత్వం వహిస్తున్నారు.

## నాచ్ ఘర్

క్వాలిటీ పిక్చర్సువారి నాచ్‌ఘర్ చిత్రం తాలూకు షూటింగ్ ఆశా స్టుడియోస్‌లో నాలుగురోజులపాటు జరిగింది. అశోక్ కుమార్, అనూప్‌కుమార్ శుభా ఖోటే, ధుమాల్ ఇఫ్తీకర్, జమాల్ ఈ చిత్రంలో నటిస్తున్నారు. పాటలు హసీలాల్‌యాధియాన్వి సంగీతం యస్. దత్ దర్శకత్వం ఆర్. యస్. తారా

## గుళ్లో పెళ్లి

చేతనా ఫిలిమ్సు వారు కృష్ణకుమారి, సూర్యకళ, శ్రీ బాలయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, కుటుంబ రావు మున్నగువారితో 'గుళ్లో పెళ్లి' చిత్రం తయారుచేస్తున్నారు.

ఈ చిత్రాన్ని శ్రీ కె. ఎస్. ప్రకాశరావు డైరెక్టు చేస్తున్నారు.

## కృష్ణలీలలు

శ్రీ రాజ్యం పిక్చర్సు వారి 'కృష్ణలీలలు' చిత్రం చాలామట్టుకు పూర్తి అయింది

# శశిబాల.....

[13 వ పేజీ తరువాయి]

అంతా క్రమం తప్పకుండా చెప్పినది శశి. ముభావం గానే ఉన్నాడు రామం.

"అక్కమీద కోపంతో కన్పించడం మానేస్తావేమో బావా?" అని నవ్వింది.

ఆ నవ్వు రామానికి హత్తుకున్నది. "ముందు నీ పెళ్లి చేయించాలే రాక్షసీ!" అన్నాడు శశిని.

"నీరదకి చేయించావుగా! అట్లానే?"

శశి జడ అందుకుని గుంజాడా మవిపించింది రామానికి. చేతి కందేలోపల శశి వలాయనం చేసింది.

నవ్వుకున్నాడు రామం. ఘటికురాలు శశి! అయితే యింతకీ, నీరద వివాహానికి ఆటంకం ఎందుకు పెట్టవలసి వచ్చిందో అంతుపట్టలేదు. ఏమయి వుంటుంది? ఆటంకమునేనా? లేక "అంత రంగికమైన కారణాలు" వేరే ఏమైనా ఉన్నవా?

మళ్లీ రివ్వున తొచ్చుకొని వచ్చింది శశి. వచ్చి ఏదో వెదుకుతున్న దానిలా యిటూ అటూ చూస్తున్నది.

"ఏం కావాలి శశీ?" అని అడిగాడు రామం.

"నా 'బ్యాగ్' మరచిపోయాను"

"ఏదీ, ఎక్కడపెట్టావ్?"

"ఇక్కడే సోఫామీద పెట్టాను."

"మరి?"

"ఏమయింది చెప్మా?"

"నువ్వు ఇక్కడ కనలు తెచ్చావా, లేదా? జ్ఞాపకం చేసుకో!"

తలవంచుకొన్నది శశి. ఆమెకే అనుమానం తోచి నది. సిగ్గుకంజనే చూస్తున్నది. కావి తోటల క్రిలెక్కి రంగు నిగనిగలాడుతున్నది.

జుట్టు సింగారింపునంతటి ఐయటకు పోదీక, కొంత సెరటాలవంటి నొక్కులతో చూడుకొన్నది శశి. గదిసే గుబాళింపచేస్తున్నవి ఆమె తలలోని గులాబులు. శశి చిన్నపిల్ల యేమీ కాదు!

"శశీ! ఒక్కసారి అడుగుతాను చెప్తావా?" శశి పలుకలేదు. ఇటు తిరగనూ లేదు.

"నేనంటే నీ కిష్టమేనా?"

తోటలకు ముడుచుకొనిపోయినది శశి. ఆమె కాళ్లు కంపించినవి.

"నన్ను పెళ్లిచేసుకుంటావా శశీ?"

శశి కదలబోయినది. రామం చేతులు ఆమె భుజాలను తాకేవరకు తప్పించుకొని పారిపోయింది శశి. అంత అల్లరి పిల్లకు ఇంతటి సిగ్గు ఎక్కడిది?

ఒకరోజున సుబ్బారావుగారికి ఒక శుభలేఖ వచ్చినది. వధువు: చి. సౌ. శశిబాల, వరుడు: చి. రామారావు. బోలెడు ఆశ్చర్యపోయా డాయన. కళ్లజోడు పెట్టుకుని మళ్లీ చూచుకున్నాడు—శశిబాల!